

2లో

**ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ**

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 13 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 292

### ఎమ్మెల్యే దామచర్ల

# సుడిగాలి పర్యటన



అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 12):

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు గురువారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.ముందుగా ఒంగోలు నగరంలోని బస్ స్టాండ్ నందు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నగరం లోని 24 వ డివిజన్ నందు బోను 2లో

### బాదం వెంకటేశ్వర్లు ను పరామర్శించిన

# మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, కంభం (డిసెంబర్ 12):

బేస్తవారపేట మండలం లోని అక్కపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న బాదంవెంకటేశ్వర్లు ను గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా బాదం తో మాట్లాడిన అన్నా రాంబాబు, రోడ్డు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రస్తుత ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని సలహా ఇచ్చారు. అన్నా వెంట మండల నాయకులు పలువురు బాదం ను పరామర్శించారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి - కేంద్ర మంత్రిని కోరిన దామచర్ల సత్య



### - అందుబాటులో ఆక్వా,ఉప్పు ,గ్రానైట్,భారీ పరిశ్రమలు
### - పరిశ్రమల నిర్మాణానికి అద్భుత అవకాశాలు

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

రాష్ట్రం లోని పర్చూరు నియోజకవర్గంలో ఉన్న చిన్న గంజాం మండలం సమీపంలోని మోటుపల్లి - పెద్ద గంజాం సువిశాల సముద్ర తీర ప్రాంతంలో ఓడల తయారీ పరిశ్రమ,గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, కేంద్ర నౌకాయాన మంత్రి సోనోవాల్ ను కోరారు. గురువారం డిల్లీలో కేంద్ర ఓడరేవులు,నౌకాయాన శాఖ మంత్రి సోనోవాల్ ను కలిసిన దామచర్ల సత్య, వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు, సాగరమాల ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి ప్రాధాన్యత పనులను త్వరితగతిన మొదలు పెట్టేలా చూడాలని కోరారు. చిన్న గంజాం పరిధి లోని మోటుపల్లి - పెద్ద గంజాం సముద్ర తీర ప్రాంతం ఓడల తయారీ పరిశ్రమకు, గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణ యూనిట్ అనువైన ప్రాంతంగా ఉందని, భౌగోళికంగా అనువైన ప్రాంతమని, ఇక్కడ సహజ వనరులు,చదువుకున్న యువత, మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అంతేకాకుండా సెంట్రల్ ఇన్ల్యాండ్ వాటర్వేస్ ద్వారా గుర్తించబడిన అంతర్గత జలమార్గాల అభివృద్ధి, మారిటైమ్ మరియు షిప్బిల్డింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సిఈఎంఎస్ బలోపేతం తదితర అంశాలపై మంత్రితో 2లో

### ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ



మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,కనిగిరి (డిసెంబర్ 12):నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2 వ విడతలో శిక్షణ పూర్తి చేసుకున్న పేద మహిళలకు ఏ పి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి లు ఉచిత కుట్టు మిషన్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్ల సుడిగాలి పర్యటన

మొదటి పేజి తరువాయి

దుర్గా కుసుమాస్ బోటిక్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరం లోని 4 వ డివిజన్ రిక్షాలబజార్ నందు పెలప్రోలు రామకృష్ణ పరమహంస మనవ డి వివాహ కార్యక్రమం లో పాల్గొన్నారు. నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో లింగ తోటి రఘు కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే 15 వ డివిజన్ భాగ్య నగర్ బాప్టిస్ట్ చర్చిలో సెమి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.నగరం లోని పేర్నమిట్ట నందు ఈదర మహేశ్వరరావు దశ దిన కర్మ కార్యక్రమంలో, 1 వ డివిజన్ త్రోవ గుంట నందు నల్లూరి వెంకటేశ్వర్లు దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఒంగోలు నగర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్రాభివృద్ధికి సహకరించండి - కేంద్ర మంత్రిని కోరిన దామచర్ల సత్య

మొదటి పేజి తరువాయి

చర్చించారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఆంధ్ర ప్రదేశ్ కు ఒక పో ర్ట్ కమ్ షిప్ యార్డ్ ను మంజూరు చేయాలని కోరారు. బకింగ్హామ్ కాలువ వలన దేశీయ జలమార్గాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని,దేశ, అంతర్జాతీయ ర వాణా వ్యవస్థ ద్వారా దక్షిణాసియా, చైనా మరియు మధ్య తూర్పు దేశాలకు సరుకు రవాణా చేయడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ఇక్కడ సముద్ర మట్టం లో తు, స్థిరమైన ఇసుక, అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయన్నారు. ఆక్వా సాగుకు బాపట్ల జిల్లా పెట్టింది పేరని, రొయ్యల సాగు,ఉప్పు సాగుకు ఆశాజనకం గా ఉందని దేశ విదేశాలకు ఎగుమతులకు ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుతో అనుకూ లమన్నారు.పోర్టు అభివృద్ధి జరిగితే ఇక్కడ ప్రసిద్ధిగాంచిన గ్రానైట్ ఉత్పత్తులు ప్రపం చ దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. గేట్వే పోర్ట్ , మూలపేట పోర్టులు, రామయపట్నం, మచిలీపట్నం, కాకినాడలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు చేయాలని కోరారు.వీటన్నింటికి మంత్రి సానుకూలంగా స్పందిం చారని సత్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వంసహకరిస్తుందని మంత్రి సోనావాల్ హామీ ఇచ్చారు అని దామచర్ల సత్య తెలిపారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# ఒరిగిన విద్యుత్ స్తంభం... పొంచి ఉన్న ప్రమాదం



అగ్ని న్యూస్, దోర్నాల, (డిసెంబర్ 12):

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల లోని శ్రీశైలం బస్టాండ్ సమీపంలో టీ టైం పక్కన విద్యుత్ స్తంభం టూరిస్ట్ బస్సు తగలడంతో పక్కకు ఒరిగింది. విద్యుత్ స్తంభం విరిగి పడే ప్రమాదం ఉంది అని స్థానికులు భయపడుతున్నారు. విద్యుత్ స్తంభం విరిగినట్లయితే, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని అంటున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే చొరవ తీసుకొని విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేయాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కరివెన సత్రాల కమిటీ నూతన బాధ్యులకు ఘన సత్కారం



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 12):

అఖిల భారతీయ బ్రాహ్మణ కరివెన నిత్యాన్నదాన సత్రాలకు నూతన బాధ్యులను కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ ఆ ర్ శ్రీనివాస్, డాక్టర్ వేణుగోపాల్ లు ప్రకటించారు. మార్కాపురం పట్టణానికి చెందిన ఇరువురికి కీలక పదవులు దక్క డం పట్ల పట్టణ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. కరివెన సత్రాల వర్కింగ్ కమిటీ సభ్యులు గా భారతుల శ్రీనివాస శాస్త్రి, ఇంటర్నల్ ఆడిటర్ గా పివియల్ యన్ వి నాగరాజు లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా గురువారం సాయ ంత్రం స్థానిక నెహ్రూ బజార్ షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద ఇరువురు నూతన బాధ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరివెన సత్రాల కోశాధికారి గోపాలుని హరిహర రావు, సహాయ కార్యదర్శి కాళంరాజు రామకృష్ణ, అడ్వైజరీ కమిటీ సభ్యులు తంగిరాల నాగ జగన్నాథ్, జనరల్ బాడీ సభ్యులు శ్రీనివాస్, ఆర్టీసీ శాస్త్రి, కేశవరావు, సోమ యాజుల రామకృష్ణ, కె.శ్రీనివాస్, డి.మధు, సాయి సుబ్బారావు, నారాయణ చార్యులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు తమకు గుర్తింపు ఇచ్చి, బాధ్యతలు అప్పగించిన కమిటీ పెద్దలకు శ్రీనివాస శాస్త్రి, నాగరాజు లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### - తహసిల్దారు విజయభాస్కర్



అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్12):

మండలంలోని గొల్లపల్లి గ్రామంలోహౌరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల తహసిల్దార్ విజయ భాస్కర్హౌ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భూముల కొలతలు, పట్టాదారుపాస్ పుస్తకాలు, ఆన్లైన్ లో భూములు ఎక్కించుట, భూ సర్వేలుహౌ తదితర వాటిపై 33 అర్జీలను రైతులు సమర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విజయభాస్కర్ మాట్లాడుతూ రైతుల ఇచ్చిన అర్జీలను ఆన్లైన్ లో ఎక్కించి త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని, మండలంలోని రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలనిహౌ అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఖాసిం వలి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సర్వేయర్ శ్రీను,టిడిపి నాయకులు కే నారాయణరెడ్డి, కోటిరెడ్డి, వేసపోగు జాన్,సచివాల సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 12):

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన అన్నదాతకు అండగా కార్యక్రమానికి ఒంగోలు రైతు కూలీలతోహౌపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా బయలుదేరి ఒంగోలులో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చంద్రశేఖర్ తెలిపారు. వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు ఉదయం 08:00 గంటలకు యర్రగొండపాలెం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకోని, అక్కడ నుంచి ఎమ్మెల్యేహౌ కాన్వాయ్ తో పాటు ఒంగోలు లో జరిగే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మిరప పంటలో సస్య రక్షణ చర్యలపై రైతులకు అవగాహన



అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్12):

మండలంలోని వెంగళరెడ్డిపల్లి గ్రామంలోని మిరప పంటను గురువారం ఉద్యాన శాఖ అధికారిని విష్ణుప్రియ పరిశీలించారు. తూఫాన్ హెచ్చరిక నేపథ్యం లో పంట పొలాలలో నీటిని నిల్వ లేకుండా కాలువల ద్వారా బయటకి పంపాలని వర్షాల నేపథ్యంలో కోతకు సిద్ధం గా వున్న పంటను వర్షాలు లేని రోజు కోసుకుని జాగ్రత్తపడాలని తెలిపారు. అలాగే పైపాటుగా యూరియా, 19:19:19, 13.04.45 లను మొక్కలకు అందించాలని సూచించారు. మిరప పంట లో తామర పురుగు, తెల్ల దోమ ఎక్కువ ఉన్నట్లు తెలిపారు. పురుగుల నివారణ కోసం పొలంలో ఎకరాకు 30 నుంచి 40 బులుగు,పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని వీటి నివారణ కోసం పిప్రోనిల్ లేదా స్పైనోసాడ్ లను పిచికారి చేయాలని సూచించారు. అలాగే శిలింద్రాల వల్ల వచ్చే ఆకుమచ్చ, కాయ మచ్చలు తగ్గించడం కోసం యం 45 ను పిచికారి చేయాలని సూచించారు. సూక్ష్మ పోషకాలు అందించడం కోసం ఫార్ములా 6 లీటరుకు ఐదు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు అలాగే మల్టీ కే, 19:19:19 లను మొక్కలకు పిచికారి చేయాలని సూచించారు. మిరప పంటలో బొబ్బర తెగులు ను నియంత్రించడానికి సమీకృత తగులు నిర్వహణ చేపట్టాలని సూచించారు.పంటలో నీటి, ఎరువుల యాజమాన్యాన్ని చక్కగా చేపట్టాలని సూచించారు.మిరప పంట సాగు చేసే రైతులు పంటల బీమా పథకాన్ని ఉపయోగించు కోవాలన్నారు. రబీ సీజన్ లో మిరప పంట సాగు చేసే రైతులు అందరూ దిగుబడి ఆధారిత పంటల బీమా పథకం ద్వారా ఎకరాకు 525 రూపాయల ప్రీమియం ను కామన్ సర్వీస్ సెంటర్, మీ సేవ ద్వారా చెల్లించాలి అని చెప్పారు. బ్యాంక్ ద్వారా పంట సాగుకు లోన్ తీసుకుని వుంటే బ్యాంక్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చని సూచించారు. పంట నష్ట పోతే గరిష్ఠంగా 105000 రూపాయల వరకు బీమా వస్తుంది అని తెలియజేశారు.డిసెంబర్ 15 వ తేదీ లోపు ప్రీమియం చెల్లించాలని తెలియజేసారు. ఇతర వివరాల కోసం రైతు సేవ కేంద్ర సిబ్బందినీ సంప్రదించాలని సూచించారు. కేవలం 3 రోజుల వ్యవధి మాత్రమే వుంది కాబట్టి రైతులు ఇన్సూరెన్స్ త్వరగా కట్టుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది నూర్ ,శేఖర్, రైతులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నేటి రైతు ధర్నాకు భారీగా తరలిరండి

## - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



అగ్ని న్యూస్, దోర్నాల (డిసెంబర్ 12):

రైతు సమస్యలపై రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న హామీలు అమలు కానందున వాటిని వెంటనే ప్రజలకు ఇవ్వాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ ఎదుట శుక్రవారం రైతులతో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





- ఆటపాటలతో ఆకట్టుకున్న విద్యార్థులు


అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 12): మండలం లోని రాజంపల్లి గ్రామం సమీపంలో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం క్యాంపస్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నవోదయ ప్రిన్సిపాల్ టీ వీ. గణేష్ కుమార్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుర్జర్,రిటైర్డ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, విద్యాలయ స్థల దాత సాంబిరెడ్డి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో ఆకట్టుకున్నారు. పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుర్జర్ తెలిపారు. ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేచర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గీతా జయంతి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 12):

పట్టణం లోని శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవాలయం ప్రాంగణంలోని బి యం ఆర్ కళ్యాణ మండపం లో బుధవారం సాయంత్రం 6 గం ల నుండి 9.45 వరకు నేచర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గీతా జయంతి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా నేచర్ సేవా ఫౌండేషన్ ఫౌండర్, అధ్యక్షులు దరిమడుగు రాజశేఖర్,ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు, పతంజలి యోగా సమితి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బాల సుబ్రమణ్యం,ఆంధ్రకేసరి విద్యాకేంద్రం ప్రెసిడెంట్ మండవ నాగేశ్వర రావు,సుందర్ ఇన్నోవేషన్ ప్రయివేటు లిమిటెడ్ చైర్మన్ పర్యావరణ సైంటిస్ట్ సుందర రామయ్య ,రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తన్నీరు సురేష్, ఒంగోలు లయన్స్ క్లబ్ సభ్యులు ,జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఒంగోలు ప్రెసిడెంట్ మేడిశెట్టి సుబ్బారావు , జేవీసీ మెంబర్ డాక్టర్ జి.రవికుమార్, మాల్యాద్రి నాయుడు, విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర సత్సంగ ప్రముక్ సోమ సుబ్బారావు, వి హెచ్ పి ఒంగోలు జిల్లా కమిటీ సభ్యులు సుంకు రఘు ,పెరుమాళ్, జిల్లా ప్రముఖ ఆయుర్వేదిక డాక్టర్, ఆధ్యాత్మిక గురువు రంగారావు, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ ఉప్పుటూరి వెంకట్ , ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు, సంతపేటలోని శారద సంగీతాలయం ట్రైనర్ సౌమ్య , శిష్యులు 13 మంది విద్యార్థులు , వీఐపీ రోడ్ లోని లలిత సంగీతాలయం నుండి వీణా ప్రదర్శనలో 2 , శ్రీ శాంభవి కూచిపూడి నాట్యాలయం నుండి 15 మంది విద్యార్థులు, 12 మంది ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కలిపి మొత్తం 275 మంది పాల్గొని విజయవంతం చేశారు.



## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం!

(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)

జమిలి ఎన్నికల కు సంబంధించి మరో ముందడుగు పడింది. వీటికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన గురువారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాల సమాచారం. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలని తమ ఎంపీలకు భాజపా, కాంగ్రెస్ పార్టీలు విప్ జారీ చేశాయి..జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ.. దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును సిఫార్సు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్ల తోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. దీంతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అన్నిభాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



# మధ్యాహ్న భోజనం, హాస్టల్ మెస్ నాణ్యతకు చర్యలు తీసుకోండి

### - కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్

(అగ్ని ప్రతినిధి,అమరావతి)

రాబోయే 5 ఏళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఎపి మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుం బిగించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని,జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు, పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి అని సూచించారు. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందు పరుస్తూ జిల్లాల వారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నామని వివరించారు.రాబోయే వందరోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టిసారించాలని చెప్పారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు, చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనం పై దృష్టి సారించాలని, పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఇందుకోసం లోకల్ మెనూ తో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించామని అన్నారు. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలని, ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. హాస్టళ్లలో శానిటేషన్ నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని, ఇందు కోసం ప్రతివారం విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం అని అన్నారు. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అన్ని స్కూళ్లు, కాలేజిల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటుచేసి పెద్దఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కెజి టు పిజి కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం.అపార్ ఐడి విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రుల ఇబ్బంది పడ్డారు.సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా కృషిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.

# ఛత్తీస్ ఘడ్ లో భారీ ఎన్కౌంటర్

## - 12 మంది మావోయిస్టులు మృతి





(అగ్ని ప్రతినిధి, ఛత్తీస్ ఘడ్)

రాష్ట్రం లోని నారాయణపూర్ జిల్లాలో మరోసారి కాల్పుల మోత మోగింది. దంతేవాడ మండల పరిధిలోని అబూజ్మడ్ అటవీ ప్రాంతంలో గురువారం తెల్లవారు జావున 3 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి.అబూజ్మడ్ అటవీ ప్రాంతంలో రాత్రివ వేళ కుంబింగ్ నిర్వహిస్తుండగా.. ఒక్కసారిగా వారికి మవోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాలు కాల్పుల మోత మోగించాయి. ఈ కాల్పుల్లో మొత్తం 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లుగా అధికారులు ప్రకటించారు.



## రేషన్ మాఫియా పై పీడీ యాక్ట్ - సిఎం చంద్రబాబు




(అగ్ని ప్రతినిధి, అమరావతి)

రేషన్ మాఫియాపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని ఆయన తెలిపారు. బియ్యం అక్రమ సరఫరా చేసే వాళ్లు చాలా స్ట్రాంగ్ మాఫియాగా తయారయ్యారని పేర్కొన్నారు. దీనిని ఏ విధంగా కంట్రోల్ చేయాలో ఆలోచిస్తున్నామని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం అక్రమ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు.

## తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి




(అగ్ని ప్రతినిధి, తిరుమల)

తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి గురువారం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాదీ కార్తీక మాసంలో చక్రతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు, భక్తులు ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం చేపట్టి హారతి ఇచ్చారు. హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి అనే యోగి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేశాడు. అందుకు సంతసించి శంఖు, చక్ర, గధా భూషితుడైన శ్రీ మహావిష్ణువు ఆతనికి ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్ధానమయ్యాడు. పద్మనాభ మహర్షి స్వామి ఆజ్ఞానుసారం చక్రతీర్థంలో తపస్సు చేశాడు. అయితే ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించడానికి రాగా మహర్షి తిరిగి స్వామివారిని ప్రార్థించాడు. అప్పుడు స్వామి తన చక్రాయుధాన్ని పంపించి ఆ రాక్షసుని సంహరించాడు. అటు తరువాత ఆ మహర్షి శ్రీ సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండి భక్తులకు రక్షణ కల్పించాల్సిందిగా స్వామివారిని కోరాడు. భక్తవల్లభుడైన స్వామివారు తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండేలా ఆజ్ఞాపించడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచింది.వరాహ పురాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థం ప్రముఖ తీర్థంగా భాసిల్లుతోంది.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.





# డిఎఫ్ఓ తో భేటి అయిన ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 12):

మార్కాపురం లో డిఎఫ్ఓ జి సందీప్ కృపాకర్ ని, యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.పుష్పగుచ్చం అందచేసి,దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉన్న సమస్యలు, అటవీశాఖ అధికారులు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఎరిక్షన్ బాబు తో పాటు, యర్రగొండపాలెం మండల టీడీపీ నాయకులు నారాయణ
రెడ్డి కూడా డిఎఫ్ఓ ను కలిసిన వారిలో ఉన్నారు.

# తిరుమలలో భారీ వర్షం



(అగ్ని ప్రతినిధి,తిరుమల)

తిరుమలలో భారీ వర్షం కురుస్తోంది. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో అప్రమత్తమైన టీటీడీ అధికారులు పాపవినాశనం, శ్రీవారిపాదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసేశారు. భారీ వరదతో మాల్వాడి గుండం పొంగిపొర్లుతుండటంతో కపిలతీర్థం పుష్కరిణికి వెళ్లకుండా భక్తులను నిలిపివేశారు.

# ఈ నెల 18 న యూత్ క్రిస్మస్ వేడుకలు



అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 12):

ఈనెల 18 న యూత్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి యూత్ అధ్యక్షులు దేవరకొండ సౌమ్య తెలిపారు. యూత్ క్రిస్మస్ సంబంధించిన వాల్ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగ విజయవాడకు చెందిన పాల్ ఇమ్మానియేల్ వాక్య సందేశం అందిస్తారని చెప్పారు.అనంతరం యువత సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ , కౌన్సిలర్ దారివేముల హర్షిత, సాగర్, జాన్, రిఫత్, డెన్నిస్, సుధీర్, భాస్కర్, రిన్నీ, రాజేష్, సందీప్ షమియా పాల్, కీర్తన సోనీ, విజ్ఞత, విమల జోషిత, హెబ్సిబా, సండే ఏంజెల్, సతీష్, విన్సెంట్, తేజ, సౌదీపు తదితరులు పాల్గొన్నారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS
సిరి క్షేత్రం
ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)